# హన్వాడ లో అక్రమ కలప రవాణా




జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఏప్రిల్ 15 :- మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో అక్రమంగా కలప తరలింపు పై పలుమార్లు అటవీ అధికారులకు తెలియజేసిన విని విననట్టుగా వ్యవహరించడం కొంత అనుమానాలకు దారితీస్తుంది మండల పరిధిలో గ్రామాలు దూరంగా ఉండడంతో అక్రమార్కులు కలపను కొట్టి రాత్రి సమయంలో సరఫరా చేస్తున్నారు అయితే ఇట్టి కలప ఇటుక బట్టీల తయారీకి లేదా వివిధ రకాలైన ఫర్నిచర్లకు వాడుతున్నారు ఇది ఒక రకంగా ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నట్లు అనిపిస్తున్న ఎవరు కూడా దీనిపై స్పందన లేకపోవడం చాలా బాధాకరమని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# హన్వాడలో ప్రత్యక్షమైన హరీష్ రావు



జనవాహిని న్యూస్ ( ప్రతినిధి) ఏప్రిల్ 15 :- మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలంలో ప్రత్యక్షమైన తెలంగాణ మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కార్యకర్తలు ఎంతో వేచి చూసిన సమయం కేటాయించని హరీష్ రావు అయితే హన్వాడ ప్రజలు హరీష్ కు ఇష్టం లేదని కొన్ని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి కావున మండల కార్యకర్తలు అభిమానులు ఎంతో కష్టపడి పనిచేసి ప్రస్తుతం ఈ పరిస్థితిలో ఉన్నాము అంటే కొంతవరకు బడా నాయకులే కారణమని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భావోద్వేగానికి గురైనారు.

# మహ్మదాపూర్ వాసికి ఉగాది జాతీయ పురస్కారం



తౌటు దిలీప్ హుస్నాబాద్ జనవాహిణి రిపోర్టర్ :- శ్రీ త్యాగరాయ గానసభ కళా వెంకట దీక్షితులు కళావేదిక చిక్కడపల్లి హైదరాబాదులో తెలుగు వెలుగు ఉగాది జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో సామాజిక సేవలో ఉగాది జాతీయ పురస్కారం హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ కి చెందిన సంఘ శ్రీధర్ అందుకోవడం జరిగింది జస్టిస్ బెజరం చంద్రకుమార్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి మానేపల్లి సుబ్రహ్మణ్యం పూర్వ ఐఏఎస్ ఆఫీసర్ జాతీయ సచివాలయం న్యూఢిల్లీ డాక్టర్ టీ గౌరీ శంకర్ పూర్వ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ అధికార భాషా సంఘం తెలంగాణ డాక్టర్ దైవజ్ఞ శర్మ గారు సరస్వతి మాత ఉపాసకులు హైదరాబాద్ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య గారు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత వీరి చేతుల మీదుగా ఉగాది జాతీయ పురస్కారం అందుకోవడం జరిగినది. సంఘ శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని మునుముందు ఇంకా సామాజిక సేవలో ముందుంటానని అన్నారు తెలుగు వెలుగు స్వచ్ఛంద సంస్థకు సంగ శ్రీధర్ ధన్యవాదాలు తెలిపడం జరిగింది.

# మంత్రి దామోదర్ రాజనర్సింహాతో మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థినీలం మధు భేటి



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోద రాజనర్సింహా తో మెదక్ కాంగెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భేటి అయ్యారు. సోమవారం చిట్కూల్లోని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ క్యాంపు కార్యాలయానికి మంత్రి దామోదర రాజనర్సింహా సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మంత్రి కి పూలే భోకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన అంశాలపై నీలం మధుగారితో సుదీర్ఘంగా చర్చించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరు, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితులను మధును అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న ఎన్నికల సన్నాహాక సమావేశాలు, పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై మంత్రి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లెలా పార్టీ కార్యకర్తలను సమయత్తం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మంత్రి ఈ సందర్భంగాహా పేర్కొన్నారు.



# సెక్యూరిటీ గార్డ్ కార్మికునికి న్యాయం చేసిన బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ పరిధిలోని "సన్ షియ మేనేజ్ మెంట్ సర్వీసెస్ సెక్యూరిటీ సర్వీసెస్" కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా బలరాం యాదవ్ సెక్యూరిటీ కార్మికుడు బలరాం యాదవ్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది.సెక్యూరిటీ గార్డ్ కు రావలసిన గత ఫిబ్రవరి నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను బెదిరించి పంపించేవాడు ఆ సెక్యూరిటీ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సన్ షియా మేనేజ్ మెంట్ సర్వీసెస్ సెక్యూరిటీ సర్వీసెస్ కాంటాక్ట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి ఒక్క నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ బలరాం యాదవ్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది. బలరాం యాదవ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగర్ మధుప్రియ పాటను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనరసింహా

## ఎంపీ అభ్యర్థి నీలం మధు కోసం మధుప్రియ గానం



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో నీలం మధు ముదిరాజ్, మధుప్రియతో కలిసి పాటను ఆవిష్కరించిన మంత్రి మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కోసం సింగర్ మధుప్రియ " అన్న కోసం చెల్లెలు పాడిన" పాటను రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆవిష్కరించారు. చిట్కూల్ లోని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ క్యాంపు కార్యాలయానికి మంత్రి దామోదర రాజనర్సింహా సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, సింగర్ మధుప్రియతో కలిసి పాటను ఆవిష్కరించారు. అనంతరం పాట వీడియోను మంత్రి తిలకించారు చెల్లెమ్మకు ఎంపీ అభ్యర్థి నీలం మధు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.



# బి.ఆర్.ఎస్ ను వీడి నా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుమూల మదన్ రెడ్డి, గజ్వేల్ నేత ఎలక్షన్ రెడ్డి





నర్సాపూర్ జనవాహిని న్యూస్ బ్యూరో శ్రీనివాస్ :- నర్సాపూర్ నుంచి భారీ అనుచర గణంతోగాంధీభవన్ కు విచ్చేసిన మదన్ రెడ్డి మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమానంతరావు, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,గజ్వేల్ నియోజికవర్గ ఇంచార్జ్ నర్సారెడ్డి,డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నేతృత్వంలో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి సమక్షంలో కాంగ్రెస్ లోకి మదన్ రెడ్డి, గజ్వేల్ నేత ఎలక్షన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి, ఎలక్షన్ రెడ్డిలకు కండువ కప్పిన ఏఐసిసి సెక్రెటరీ రోహిత్ చౌదరి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి గులాబీ పార్టీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అత్యంత సన్నిహితుడైన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత చిలుముల మదన్ రెడ్డి ఆ పార్టీని వీడారు. సోమవారం భారీ అనుచర ఘనంతో కలిసి మదన్ రెడ్డి గాంధీభవన్ కు చేరుకున్నారు. గాంధీభవన్ వెలుపల నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరి కండువ కప్పి మదన్ రెడ్డిని, ఎలక్షన్ రెడ్డి లను పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఈ ఎంపీ ఎన్నికల వేళ మెదక్ పార్లమెంటు పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని విధంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఐదు పర్యాయాలు నర్సాపూర్ శాసనసభ్యులుగా ఎన్నికైన మదన్ రెడ్డికి మెదక్ జిల్లాలో పట్టున్న లీడర్గా పేరుంది. ఈ పార్లమెంటు ఎన్నికలవేళ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి బీ ఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరడంతో ఆ పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఇదిలాఉండగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తరపున నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి దాదాపు 2వేల మంది నాయకులు,కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, నర్సాపూర్ నియోజకవర్గ సీనియర్, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

